రాగం :

తాళం :

రచన : ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 42. మధు మురళి

మధు మురళి నూదవోయ్ మాధవా!

నీ అధర పల్లవము కందిపోవునా ?

ఇలా అలిగిన నా మనసు తీరునా ???

తలపే పూవుల అందాల ఊయెల

వలపే తీయని గారాల కోయిల

నాలో వసంతాల ఒయ్యారి ఆ వెన్నెల

రాగాల గోపాల! ఏలర చిలిపి తనమిక

బిగి కౌగిలీయరా వేగమె

ఈ పారిజాతముల నీడ హాయిగా

సుధా పథమును నా తనువు మోయగా !!

యమునా తీరపు దీపాల మేడగ

నడిచే దారిని బంగారు నీడగ

వీణా నినాదాల కెమ్మోవిపై ఆడగ

నే లేన నీ లోన ? ఏలర కలికి తనమిక

పరువాల సీమలో ప్రేమలో

ఈ ఏడు లోకముల కాంతి నిండగా

మనోరథమున రేబవలు పండగా